రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త



# ప్రైవేట్ స్కూల్లో ప్రమాదవశాత్తు విద్యార్థిని మృతి

**మెట్లపై అదుపుతప్పి కిందపడ్డ విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి**

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఓ విద్యార్థిని ప్రమాదవశాత్తు మెట్లపై నుండి కిందపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న వర్ణిక నిన్న పాఠశాల సమయంలో మెట్ల పైనుండి కిందికి తోటి విద్యార్థులతో దిగుతున్న సమయంలో కింద పడింది. వెనక నుండి మిగతా విద్యార్థులు ఆమె వెంట వస్తున్నారు. ఈ బాలిక కింద పడడంతో తోటి విద్యార్థులు పైకి లేపారు అపస్మారక స్థితికి చేరుకున్న విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం ఆస్పత్రికి తరలించింది. అయితే చికిత్స పొందుతూ బాలిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యార్థిని మృతితో పాఠశాలలో విషాద వాతావరణం నెలకొంది. ఆడుతూ పాడుతూ కనిపించిన విద్యార్థిని తమ కళ్ళ ఎదుట మెట్లపై కిందపడి చనిపోవడం బాధాకరమని తోటి విద్యార్థులు అంటున్నారు. వర్ణిక మెట్లు దిగుతున్న సమయంలో బ్యాలెన్స్ తప్పి కింద పడిందా లేక వెనక విద్యార్థులరాకతో మెట్లుపై కాలుజారి పడిందా తేలాల్సి ఉంది. వర్ణిక మృతితో అటు విద్యార్థిని కుటుంబంలో పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉండగా సకాలంలో తమకు సమాచారం ఇవ్వలేదని తండ్రి చంద్రశేఖర్ తదితర బంధువులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థి సంఘం నాయకులు మరికొందరు ఈ ఘటనపై పరస్పరం విభిన్న విమర్శలు చేశారు.



వర్ణిక (ఫైల్ ఫోటో)

# గణపయ్యా.. సెలవిక



గణనాథులకు స్వాగతం పలుకుతున్న చీఫ్ విఫ్, ఎమ్మెల్యే

**- గణపయ్యకు ఘనంగా వీడ్కోలు..**

**-అంగరంగవైభవంగా గణనాథుల శోభయాత్ర**



నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య.

**తాండూరు, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** ఐదు రోజులపాటు పూజలందుకున్న గణనాథులకు తాండూరు లో ఘనంగా వీడ్కోలు పలికారు. గణపయ్యా.. సెలవిక అంటూ శుక్రవారం ఘనంగా నిమజ్జనం చేశారు. విగ్రహాల ఊరెగింపు శోభాయమానంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం నుంచే చిన్న చిన్న విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు తదితర వాహనాలలో ఊరెగింపుగా నిమజ్జనానికి తరలించారు. విగ్రహాలను పలు వాహనాల్లో తరలిస్తూ వాటి ముందు యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. యోగ్‌చాప్, చిరుతల భజన, సన్నాయి వాయిద్యాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరెగింపు కోలాహలంగా సాగింది. పట్టణంలోని భద్రేశ్వర చౌక్ దగ్గర వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి గణనాథులకు స్వాగతం పలికారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, ఉత్సవ సమితి అద్యక్షురాలు, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ, ప్రధాన కార్యదర్శి బిర్కట్ రఘు, నీ ని య ౦ ర్



బందోబస్తును పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా.

నాయకులు ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. తాండూరులోని నలు మూలల నుంచి వినాయకులను నిమజ్జనం చేసేందుకు శోభయాత్రగా తరలించారు. గంజ్ నుంచి మర్రిచెట్టు కూడలి, గాంధీచౌక్ మీదుగా భద్రేశ్వర చౌక్ దగ్గరకు చేరుకున్న వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శోభయాత్రను తిలకించేందుకు వివిద ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మరోవైపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక నిమజ్జన వేడుకల్లో భాగంగా మండపం వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో రూ.51వేలకు డీసీసీబీ వైస్ చైర్మన్ రవీగౌడ్ లడ్డును దక్కించుకున్నారు.

**భారీ పోలీసు బందోబస్తు**

నిమజ్జనం సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి స్నేహా మెహ్రా, అదనపు ఎస్పి రాజేష్ మీన పర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించారు. అదేవిదంగా నిమజ్జన మార్గాలలో అడుగడుగునా సిసి కెమరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి వినాయకుని దగ్గర మఫ్టీలో పోలీసులు వీడియో కెమరాలతో చిత్రికరించారు. తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య, పట్టణ, రూరల్ సిఐలు పరమేశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉత్సవాలలో ఎలాంటి గొడవలు, తారతమ్యాలు లేకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకునేలా గట్టి బందోబస్తు చేపట్టారు.

# శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల పర్యవేక్షణ



లయ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

**కొడంగల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. శుక్రవారం కొడంగల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఉషశ్రీ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి హాజరైయ్యారు. ఈ సందర్బంగా మండలంలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమీక్షలో విద్యాశాఖ, వైద్య ఆరోగ్యం, తాగునీటి సరఫరా, అంగన్‌వాడీ కేంద్రాలు, ఉపాధిహామీ పథకం, విబీజీరామ్ అమలు తదితర కార్యక్రమాల అమలు తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళ పథకంపై గ్రామాల వారిగా అబ్దిదారుల జాబితాలను సిద్దం చేసి ఎంపిడిఓకు సమర్పించాలని అధికారులకు సూచించారు. సోలార్ తదితర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ది దారులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఎల్‌నీఓ ప్రభావం దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అటంకాలు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి పరస్దితిని నిరంతరం పర్యవేక్షిస్తు సమస్యలు ఏర్పడిన వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి. తహశీల్దార్ రాంబాబు, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

**శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన కలెక్టర్**

కొడంగల్ పట్టణంలో నిర్మిస్తున్న శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను కలెక్టర్ దీపక్ తివారి పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన పనుల నాణ్యత, వేగం, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలు, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆలయ నిర్మాణానికి సంభందించిన పనులను సమన్వయంతో పూర్తి చేసి నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఉషశ్రీ, తహశీల్దార్ రాంబాబు, సంభందిత అధికారులు ఉన్నారు.

**కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్దులతో కలెక్టర్ ముఖాముఖి :** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కానిస్టేబుల్ నియామక పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న విద్యార్దులతో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి శుక్రవారం ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్బంగా కలెక్టర్ అభ్యర్దుల విద్యా నేపథ్యం, కోచింగన ద్వారా అందుతున్న శిక్షణ, పరీక్షకు వారి సన్నద్దత, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు నిరంతర సాధన, క్రమశిక్షణ, సమయ పాలన ఎంతో ముఖ్యమని సూచించారు. కానిస్టేబుల్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్దంగా చదువుకోవాలని, ప్రతిరోజు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కోచింగ్ సిబ్బంది, విద్యార్దిని, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందాల్సిన ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం చేస్తే...

# కఠిన చర్యలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** మాతా, శిశు ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృషిని సారించాలని, ప్రజలకు అందాల్సిన ఆరోగ్యసేవల్లో నిర్లక్ష్యం చేస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయని మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఆరోగ్యసేవలపై వైద్యుల, సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. దీనిలో జిల్లా డివిజన్ల డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓలు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ఆరోగ్యకేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పల్లె దావాఖానాల మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.ఆనంద్ మాట్లాడుతూ పల్లె దావాఖానాలు, గ్రామీణ, పట్టణ పరిధిల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించటం జరుగుతుందని, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన వైద్యసేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల హెచ్‌పిలు, తమ పరిధిలోని ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్దవంతంగ అమలు చేయాలని సూచించారు. గర్బిణీలను ప్రారంభదశలోనే గుర్తించి నమోదు చేయాలని, ఎఎన్‌సి పరీక్షలు నిర్వహించి, హైరిస్క్ గర్బిణీలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన టీకాలు ఇవ్వాలన్నారు. పోషకాహార సప్లిమెంట్లు అందించటం, ప్రసవానంతరం సేవలు అందించటం, అవసరమైన సందర్బాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు సకాలంలో రెఫర్ చేయటం వంటి సేవలను పకడ్బంధీగ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. నవ జాత శిశువులు, శిశువులు, పిల్లల్లో జన్యుపరమైన లోపాలు, పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలను, రిఫరల్ సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. జ్వరం, విరేచనాలు, నీటి ద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు టైఫాయిడ్, చర్య సంబంధిత సమస్యలు సాదారణ అనారోగ్యాలకు పల్లె దావాఖానా స్థాయిలోనే అవసరమైన వైద్యం అందించాలని, తీవ్రత ఉన్న కేసులను ఆలస్యం చేయకుండ ఉన్నత వైద్య కేంద్రాలకు రెఫర్ చేయాలని ఆయన సూచించారు. టిబి నియంత్రణ కార్యక్రమంలో డాట్స్ సేవలను, కుష్టువ్యాధి నియంత్రణలో డిపిఎంఆర్ సేవలను సమర్దవంతంగ అమలు చేయాలని డాక్టర్ కె.ఆనంద్ ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ అసాంక్రమిక వ్యాధుల స్కీనింగ్‌ను నిరంతరం నిర్వహించి వ్యాదులను గుర్తించిన వారికి చికిత్స,



ఫాలోఅప్ చికిత్సను కొనసాగింపును పర్యవేక్షించాలని ఆయన సూచించారు. కిశోర బాలికలకు ఆరోగ్య సలహాలు, పోషకాహార లోపాల గుర్తింపు, అవసరమైన చికిత్స, రెఫరల్ సేవలను అందించాలని ఆయన సూచించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం చేయటంలో ఎంఎల్‌పిహెచ్‌పిల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విధి నిర్వాహణలో నిరక్ష్యం వహించినా, నిర్దేశిత కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయకపోయినా, ప్రజలకు అందాల్సిన సేవల్లో అలసత్వం ప్రదర్శించినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైద్యులు, సిబ్బందివిధి నిర్వాహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.ఆనంద్ ఆదేశించారు. వారితో పాటు జిల్లా అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎబ్బనూర్ అడవిలో తల, మొండెం లేని పురుషుడి శవం లభ్యం

**ధారూర్, సెప్టెంబరు 18, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామ శివారులో తీవ్ర కలకలం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ శివారులోని అడవిప్రాంతంలో గురు_తెలియని వ్యక్తి తల, మొండెం లేని శవం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎబ్బనూర్ గ్రామానికి చెందిన మేకల కాపరి ఉరడి యాదయ్య తన మేకలను మేత కోసం గ్రామ శివారులోని అడవికి తీసుకెళ్లగా, అక్కడ తీవ్రమైన దుర్వాసన వచ్చింది. అనుమానం వచ్చి కాలువ ఒడ్డున గల చెట్ల పొదల్లో పరిశీలించగా, తల, మొండెం లేని మగ వ్యక్తి మృతదేహం కనిపించింది. భయాందోళనకు గురైన యాదయ్య వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించగా, వారు పోలీసులకు ఫిర్యాదు



ఘటన స్థలానికి పరిశీలిస్తున్న వికారాబాద్ డిఎస్పి అంజయ్య

చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల గాలించగా కొంత దూరంలో మనిషి పుర్రె, ఎముకలు లభించాయి. ఈ ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ధారూర్ సీఐ రఘురాం సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సున్నం రాఘవేందర్ తెలిపారు. మృతుడు ఎవ్వరైనా హత్యకు గురయ్యారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# బిసిల రాజ్యాధికారమే లక్ష్యం

**-తెలంగాణలో మొదలైన బీసీ రాజ్యాధికార పోరు -రెండో రోజుకు చేరిన మల్లన్న పాదయాత్ర-కెసిఆర్ పట్టించుకోలేదు.. రేవంత్ పరిష్కరించట్లేదు-మల్లన్న ముందు జిహెచ్‌ఎంసి కార్మికుల గోడు.!**



పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**శంషాబాద్ సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్రఖి రెండో రోజు విజయవంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం ఈ పాదయాత్ర జియాగూడ నుంచి ప్రారంభమై శంషాబాద్ లో ముగిసింది. జియాగూడ నుంచి మొదలైన ఈ యాత్ర ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు కొనసాగింది. రెండో రోజు పాదయాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నతో కలిసి అడుగులు వేస్తూ, ఆయనకు మద్దతుగా నినాదాలు చేస్తూ యాత్రకు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర పొడవునా రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను మల్లన్న ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం యొక్క ఆవశ్యకతను వారికి వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాదయాత్రలో భాగంగా జిహెచ్‌ఎంసి కార్మికులు తీన్మార్ మల్లన్నను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ వ్యవస్థల వల్ల తమ శ్రమ దోపిడీకి గురవుతోందని, రాత్రింబగళ్లు కష్టపడుతున్నా పనికి తగిన వేతనం అందడం లేదని మల్లన్న ఎదుట కన్నీరు పెట్టారు. తక్షణమే ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు. కార్మికుల కష్టాలను విన్న తీన్మార్ మల్లన్న వారి పక్షాన నిలబడుతానని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయించే పూచి తనదని వారికి పూర్తి భరోసా ఇచ్చారు. మీ శ్రమను దోచుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థ రద్దు అయ్యే వరకు మీ తరఫున నేను పోరాడుతాను, మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని మల్లన్న కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే మూడో రోజు ఉదయం 8:00 గంటలకు శంషాబాద్ నుండి బయలుదేరి పాలమాకుల, తిమ్మాపూర్ మీదుగా యాత్ర సాగనుంది. కొత్తూరు, నందిగామ మండల ప్రధాన కూడళ్లలో బహిరంగ కార్నర్ మీటింగ్స్ ఉండనున్నాయి. శనివారం రాత్రికి నందిగామలోనే మల్లన్న బస చేయనున్నారు.



రోడ్డుపై చిరువ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## మహిళా నేతకు
# పీఠం లైన్ క్లియరేనా...?

**-- నావంద్గి పిఎసిఎస్ పీఠంపై కొత్త సమీకరణాలు.**

**-- వైస్ చైర్మన్ రాజీనామాతో అయన సతీమణికి చైర్మన్ పదవి ఖరారైనట్లు సమాచారం.**

**బషీరాబాద్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:** నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఠం వ్యవహారం బషీరాబాద్ మండలంలో రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ రాజీనామ నేపథ్యంలో ఆయన సతీమణి మాజీ ఎంపిపి కరుణకు పిఎసిఎస్ పీఠం ఖరారైనట్లు ప్రచారం జరుగుతుంది. దింతో సొసైటీ పీఠంపై కొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వచ్చినట్లు చర్చసాగుతుంది.

**మహిళకు పీఠం..కొత్త చర్చ:-** కరుణ అజయ్ ప్రసాద్‌కు పిఎసిఎస్ పీఠం దక్కితే తొలిసారిగా బీసి మహిళకు ఈ అవకాశం లభించినట్లవుతుందని స్థానిక వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఆమెకు మద్దతుగా పలువురు నేతలు, అనుచరులు ఉన్నట్లు తెలుస్తోంది.

**అంతర్గత విభేదాల మధ్య చైర్మన్ పదవి సాఫీగా సాగుతుందా..?**

పిఎసిఎస్ పీఠం విషయంలో ఇరు వర్గాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అంతర్గత విభేదాల మధ్య మహిళా రాజకీయం సాఫీగా సాగుతుందా..? అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చైర్మన్ పీఠం కోసం జరుగుతున్న అంతర్గత మంతనాలు, వర్గాల మధ్య సమన్వయం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారనుంది.

**ఎవరి లెక్కలు ఎలా..?** మాజీ వైస్ చైర్మన్ సతీమణికి పీఠం దక్కినట్లు శుక్రవారం ప్రచారం జరుగుతుండటంతో మాజీ వర్గీయుల్లో హర్షం వ్యక్తం చేశారు. తమ వర్గానికే పిఎసిఎస్ పీఠం దక్కనుందన్న ధీమాతో వారు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు వర్గం వైఖరి ఎలా ఉండబోతుందన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. నావంద్గి పిఎసిఎస్ పీఠం వ్యవహారం చివరకు ఏ మలుపు తీసుకుంటుంది. మహిళా నాయకత్వానికి ఏకాభిప్రాయం కుదురుతుందా, లేక కొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వస్తాయా అన్నది వేచి చూడాల్సిందే.

**సిఈఓ వివరణ:-**

మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ భార్యకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా నియమిస్తున్నట్లు తమకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదని సీఈఓ వెంకటయ్య పేర్కొన్నారు.

## కళాశాల భవనం నుంచి దూకి
# విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**-పరిస్థితి విషమం..కానిస్టేబుల్‌తో ప్రేమవివాహం**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** కళాశాల భవనం నుంచి దూకి ఓవిద్యార్థిని ఆత్మహత్యా యత్నం చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్ లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నగరంలోని జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డి కూతురు పల్లవి (20) బీటెక్ సీఎస్‌ఈ 3వ సంవత్సరం చదువుతుంది. శుక్రవారం ఉదయం కళాశాలకు వచ్చిన పల్లవి దిగాలుగా ఉండటంతో తోటి విద్యార్థులు ఆమెపై ప్రవర్తనపై అనుమానంతో ప్రశ్నించగా సాయంత్రం విషయం చెబుతాననంటూ దాట వేసింది. కళాశాల ముగిసిన అనంతరం విద్యార్థులంతా వెళ్లిపోయిన తర్వాత సాయంత్రం 4.30 గంటలకు డిప్రెషన్‌తో కళాశాల భవనం 3వ అంతస్తు పైకి వెళ్లి కిందకు దూకింది. దీంతో తలకు, చేతులకు తీవ్ర గాయాలు కాగా కళాశాల యజమాన్యం మేడిపల్లిలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. పల్లవి 20 రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటిపల్లికి చెందిన చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న వ్యక్తితో ప్రేమ వివాహం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి సంబంధించి కారణాలు తెలియరాలేదని, ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



కేతేశ్వరా స్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

# ప్రపంచ వెదురు దినోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్

**వికారాబాద్, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశము హాలు నందు బిసి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ వెదురు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. వెదురు సాగు, దాని ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణలో వెదురు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వెదురు ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను పెంచడం, రైతులను వెదురు సాగు వైపు ప్రోత్సహించడం, వెదురుతో ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై చర్చించారు. వెదురు పర్యావరణహితమైన వనరుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఉపయోగపడే పంటగా వివరించారు. ఈ సందర్భంగా మేదరి కమ్యూనిటీ ఆరాధ్య దైవమైన కేతేశ్వరా స్వామి చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, డీపీఓ జయసుధ, డీటీడీఓ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కులగూడలో బిఆర్ఎస్ శిలాఫలకం ధ్వంసం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ లావణ్య రమేష్**

**చౌకబారు రాజకీయాలకు స్వస్తి పలకాలని గులాబీ నేతల హితువు**

**నందిగామ, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ శిలాఫలకాన్ని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు సర్పంచ్ లావణ్యరమేష్ నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న వినాయక మండపం వద్ద రాత్రి పది గంటల వరకు భజన కార్యక్రమంలో ఉన్నామని, రాత్రి పదకొండు గంటల తర్వాత శిలాఫలకం ధ్వసమైనట్లు సర్పంచ్ భర్త రమేష్ తెలిపారు. శిలాఫలకం ధ్వంసం చేసిన దుండగులపై కటిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**షాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని షాబాద్ ఇన్స్పెక్టర్ లక్ష్మి రెడ్డి అన్నారు. శనివారం స్టార్ గార్డెన్‌లో వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజాప్రతినిధులు, ఉత్సవకమిటీ సభ్యులు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. వినాయక చవితి, దసర దీపావళి పండుగలను రానున్న నేపథ్యంలో ప్రజలు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామానికి ఒక్క వినాయకుడినే పెట్టాలన్నారు. అది కూడా చిన్నగా ఉండేలా చూడాలన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలకు మన గ్రామాల ప్రజలు పట్టించుకోనవసరం లేదన్నారు. డీజేలు రికార్డింగ్ కార్యక్రమాలు నిషేదమని స్పష్టం చేశారు. భోజనం కూడా ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు. అందరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పైరి ఇన్పెకర్ రవీందర్ రెడ్డి, ఎస్సైలు విజయ్. చెన్నారెడ్డి, ఏఈ కోటేశ్వర్రావు. బాజా ఆయా గ్రామాల సర్పంచులు. మాజీ ఎంపిటీసీలు ఉంచకమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## దళితుల పట్టా భూములకు నకిలీ దస్తాలు

**మోమిన్‌పేట్, సెప్టెంబరు 18. ప్రభాతవార్త:** దళితుల సమాదులు సైతం డబ్బుకు దాసోహం అయిన సంఘటన మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఎన్కోపల్లి గ్రామంలో చచ్చిన శవాలను సైతం లెక్క చేయకుండా భూబకాసురులు భరితెగిస్తున్నారనడండంలో ఎలాంటి సంధేహం లేదని తెలుస్తుందని సంధేహంలేదు. వివరాల్లోకి వెళితే మోమిన్‌పేట్ మండలం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన దళితులు అవాక్కయి ఏమి తోచని పరిస్థితిలో మండల తహసిల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయం ముందు ధర్నా చేసి అధికారులకు మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, ఏఐకేఎంస్ జిల్లా కార్యదర్శి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు మేకల శ్రీనివాస్ లు మాట్లాడుతూ 1996, నుండి మోమిన్‌పేట్ మండలం బూరుగుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 68,లో 2 20. రెండున్నర ఎకరాలు, సర్వే నంబర్ 75,లో 420, నాలుగున్నర ఎకరాలు దళితుల ఇనాం భూములు కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో కొమ్ముకయ్యి సంగారెడ్డికి చెందిన మరియు హైదరాబాద్ కు చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు 1. మహమ్మద్ ముద్దసేర్, 2. మంతెన కాడి కృష్ణంరాజు, 3. వంశీరాజు, ఆ ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి మోమిన్‌పేట మండల ఎమ్మార్వో తో కుమ్ముకయ్యి పట్టలు చేసుకొని దళిత రైతులను భూములకు రాకుండా ఇబ్బందుల గురిచేస్తూ అక్రమ కేసులు పెదుతూ జైలుకు పంపించి జేసీబీ తో సమాదులు ధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీసులకు, తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని అన్నారు. తక్షణవాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నావన్నారు.

మా భూముల్లోకి ఎందుకు వచ్చారు ఎందుకు ఇబ్బందుల గురిచేస్తున్నారు అని అడిగినందుకు భూ బాధితులపై దళిత యువకులపై దళిత మహిళలపై కేసులు పెట్టి జైలుకు పంపించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాకలెక్టర్ లకు డిమాండ్ చేస్తున్నాము. నకిలీ దాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యంగా పోలీసు బలగాలతో కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోకుండా.....అడ్డు పోయిన దళిత పేద రైతులపై కేసులు పెట్టి జైలుకు పంపడము వల్ల వాహనాలు సేల్ చేయడం కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఇట్టి విషయంపై అనేకసార్లు జిల్లా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇచ్చిన దాక్యుమెంట్ లో చూపించిన మాకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు.

## గణనాధునికి జోనల్ కమిషనర్ పూజలు



అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో గణపతి పూజలలో పాల్గొన్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి లు

**అత్తాపూర్ సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** బుద్వేల్ లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని కి శుక్రవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు. పూజలలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలన్నారు. రాజేంద్రనగర్ జోన్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పత్తి కుంట , పల్లె చెరువు, మూసి తదితర ప్రాంతాలలో నిమజ్జనం ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు చేయాలన్నారు.

## వారం రోజులుగా పొంగిపొర్లుతున్న మురుగునీరు



**అత్తాపూర్ సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** హైదర్‌గూడ జనప్రియ సమీపంలోని చౌరస్తా వద్ద మురుగునీరు దాదాపు వారం రోజులుగా రోడ్డుపై పొంగిపొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక దుకాణ యజమానులు, చిరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు.మురుగునీటి సమస్యపై మెట్రో వాటర్ బోర్డు అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ.. అధికారులు నామమాత్రంగా వచ్చి కొద్దిసేపు పనులు చేస్తున్నట్లు ఫొటోలు తీసుకుని వెళ్లిపోతున్నారని స్థానికులు తెలిపారు. సమస్య మాత్రం పూర్తిగా పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాహనాలు వెళ్లే సమయంలో మురుగునీరు పక్కనే ఉన్న దుకాణాలపైకి, చిరు వ్యాపారులపైకి చల్లుతోందని తెలిపారు.ఈ ప్రాంతంలో పలు పాఠశాలలు ఉండటంతో ఉదయం వేళ విద్యార్థులు మురుగునీటిని దాటుకుంటూ పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పక్కనే ఉన్న ఆలయానికి వెళ్లే భక్తులు సైతం దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, రోడ్డుపై మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

# జోనల్ క్రీడల్లో సంస్కార్ విద్యార్థుల ప్రతిభ

**మేడ్చల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** జోనల్ క్రీడల్లో మేడ్చల్‌లోని సంస్కార్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలను సాధించారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దుండిగల్‌లో మేడ్చల్‌జోనల్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న మేడ్చల్‌లోని సంస్కార్ ఇన్నోవేటీవ్ పాఠశాల విద్యార్థులు కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి అండర్ 17 కోకో, వాలీబాల్ బాలుర విభాగాల్లో ప్రథమ స్థానం, అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం, అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. జోనల్ స్థాయికి ఈ పాఠశాలకు 23 మంది విద్యార్థులు ఎంపికైయ్యారు. విజేత విద్యార్థులను ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు

# విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం

**-విభవ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకుంటారని విబిఐటీ కళాశాల కార్యదర్శి జి.మనో హర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్ సమీపం లోని విజ్ఞాన భారతీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విభవ 2026 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా విబిఐటి కళాశాల సెక్రటరీ డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి విచ్చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. చదువులతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యతను తమ కళాశాల ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన టోర్నమెంట్ పోటీలు ఈనెల 26వ తేదీ వరకు జరుగుతాయని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొత్తం 24 జట్లు టోర్నమెంటులో పాల్గొంటున్నాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్.శ్రీనివాస్, ఐటి విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీధర్ రెడ్డి, సివిల్ విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, సహాయ పీడీలు శివలాల్ వెంకట్, శ్రవణ్, సివిల్ ఫ్యాకల్టీ డాక్టర్ బోగయ్యనాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీను ప్రారంభిస్తున్న కళాశాల కార్యదర్శి మనోహర్‌రెడ్డి

# ఆటల్లో రాణించి అద్భుతాలు సృష్టించాలి



క్రీడాకారులతో మాణిక్ రెడ్డి

**మొయినాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** పిల్లలకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమేనని అజీజ్ నగర్ ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొత్త మాణిక్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త అనంతరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాణిక్ రెడ్డి సహకారంతో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే క్రీడా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతోపాటు జ్ఞాపక శక్తి, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదగడానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఖీఅండర్ 14, అండర్17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు గౌడ్, హెచ్ఎం వెంకటేష్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పెండింగ్ సర్ నోటీసులను సత్వరమే పరిష్కరించాలి

**పరిగి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :**

ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్ల వివరాలను తప్పులు లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. శుక్రవారం, వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ ప్రక్రియ,ఓటర్ల జాబితాపై ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు తో కలసి కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లకు ఇప్పటికే జారీ చేసిన నోటీసులు, ఇంకా జారీ చేయాల్సిన నోటీసుల వివరాలను కలెక్టర్ దీపక్ తివారి బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు జారీ చేసిననోటీసుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న నోటీసులపై తదుపరి చేపట్టాల్సిన చర్యలు ఏమిటనే అంశాలపై అధికారులతో సమీక్షి ంచారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి వివరాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని , అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బిఎల్ఓ లకు సూచించారు. జారీ చేసిన నోటీసుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న నోటీసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవోకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర,మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో హరిప్రియ , ఎలక్షన్ డీ టీ అనిల్ కుమార్, మున్సిపల్ ఆర్ ఐ రామకృష్ణారెడ్డి,. బి ఎల్ వోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

## బిఆర్ఎస్ నేతలు కబ్జా చేసిన భూములను దళితులకు పంచుతాం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడిన పదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం ధరణి ముసుగులో వేల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను ఆక్రమిం చిందని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డి ఈ భూకబ్జాలపై సమగ్ర విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు.కేసీఆర్ కుటుంబం చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయించి, వాటిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అలా స్వాధీనం చేసుకున్న భూములను పేద దళిత వర్గాలకు పంపిణీ చేయాలని వారు కోరారు.2004 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఎలాంటి భూమి లేదని పేర్కొన్న కేసీఆర్, ఇంత స్వల్ప వ్యవధిలోనే ఆ యన కుటుంబం వందలాది ఎకరాలకు యజమానులుగా ఎలా మారిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ప్రభుత్వ భూములను తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు.



# హామీలు అమలు చేయాలని జెఏసి రిలే నిరాహార దీక్షలు

**అల్వాల్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కలు సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలనే డిమాండ్‌తో అ ల్వాల్ జెఏసి రిలే నిరా హార దీక్షలు కొనసాగుతున్నాయి. గోల్నాక అల్వాల్‌లోని డాక్టర్ జయశంకర్ దీక్షా శిబిరంలో పెద్ద సంఖ్యలు ఉద్యమకారులు దీక్షలులో పాల్గొంటున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లు స్వయంలో మొదటి రోజు దీక్షలో పాల్గొని మద్దతుగా నిలిచారు. ప్రత్యేక రాష్ట్ర కాంక్షతో ఆస్తులను కుటుంబాలను పణంగా పెట్టిన వందలాది మంది ఉద్యమకారులు నేడు ఇబ్బందులు పడుతున్నారని జెఏసి నేత పటోళ్ళ సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాలను త్యాగం చేసిన వారికి ఇప్పటికి ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఉద్యమం సమయంలో కేసులు నమోదైన వారిని మాత్రమే ఉద్యమకారులుగా పరిగణిస్తామనే ప్రతిపాదన ప్రభుత్వం విరమించు కోవాలని ఆయన కోరారు. అర్హులైన ఉద్యమకారులు అందరికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో రఫీక్, వెంగళ భాస్కర్, సత్తయ్య, దయాకర్, సంతోష్, సుధీర్, సంగమేశ్వర్, విఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో ఉద్యమకారులు

### ట్రాఫిక్ నియమాలు పాటించి

# ప్రమాదాలను నివారించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లో శుక్రవారం సాయంత్రం రోడ్డుభద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఆవరణలో ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు హాజరై యువకులకు, డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలను నడపకూడదని ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంటుందని, జరిమానా విధిస్తారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఎ.శేఖర్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ వేముల మమతగౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల పరమేష్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు వేముల వినోద్‌గౌడ్, నాయకులు వేముల వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గణేశ్ మండపం ఆవరణలో అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ సెకావత్‌తో మేడ్చల్‌జిల్లా బిజెపి ఎంబిసి కో కన్వీనర్ రఘు

## హైదరాబాద్ విమోచన దినంలో పాల్గొన్న రఘు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్‌మైదానంలో జరిగిన హైదరాబాద్ విమోచన దినోత్సవంలో మేడ్చల్ జిల్లా బిజెపి ఎంబీసీ కో కన్వీనర్ సాల్వేరు రఘు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవం వేడుకల్లో కేంద్ర సాంస్కృతికశాఖా మంత్రి గజేంద్రసింగ్‌షెకావత్, కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌కు చెందిన మేడ్చల్ జిల్లా బిజెపి ఎంబీసీ కో కన్వీనర్ సాల్వేరు రఘు వారిని కలిసి వచ్చారు.





ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

## “అంబేద్కర్ కల్పిత నాయకుడు” పుస్తక విడుదలను తక్షణమే నిలిపివేయండి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** హమారా ప్రసాద్‌పై రాజద్రోహం కేసు నమోదు చేసి, దేశద్రోహిగా పరిగణించి జైలుకు పంపాలని ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ రాష్ట్ర కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో ఆయన భారతరత్న బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించే ప్రయత్నాలను వెంటనే ఆపాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ఆధునిక భారతదేశ పితామహుడు, కోట్లాది అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక భారతరత్న డా.బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ చరిత్రను కించపరిచే విధంగా “అంబేద్కర్ కల్పిత నాయకుడు” అనే పుస్తకాన్ని రచించడం అంబేద్కర్ వాదుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన బాబాసాహెబ్ ఆశయాలను తక్కువ చేసి చూపించే ప్రయత్నాలు సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైనదని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు లేదా రాజ్యాంగ వ్యవస్థకు వ్యతిరేకంగా చట్టపరంగా నిర్ధారిత నేరాలు ఉంటే, తగిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌వాదుల సహనాన్ని పరీక్షించవద్దని, రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల పరిధిలో, శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ పుస్తకానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు.

## రామాలయంలో సహస్ర మోదక లక్ష్మీగణపతి హోమం



రామాలయంలో జరిగిన సహస్ర మోదక లక్ష్మీగణపతి హోమంలో మంగళ హారతి పట్టిన మహిళలు

**చాంద్రాయణగుట్ట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** భాద్రపద మాసం, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చాంద్రా యణగుట్ట కేశవగిరి శ్రీ రామాలయంలో శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు పారంకుశం సుధీర్‌కుమారాచార్యుల ఆధ్వర్యంలో సహస్ర మోదక లక్ష్మీగణపతి హోమం భక్తి ప్రపత్తులతో చేపట్టారు. విఘ్న నివారణ, కార్యసిద్ధి కోరకు అష్ట ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా లక్ష్మీగణపతి మూల మంత్ర హోమాన్ని నిర్వహించారు. సమీప బస్తీలకు చెందిన భక్తులు యజ్ఞ క్రతువులో పాల్గొని పూజలు చేశారు. మంగళ హారతి పట్టారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఎం. ప్రభాకర్‌రాజ్, ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## వినాయక మండపం వద్ద అన్నదానం, రక్తదాన శిబిరం

**మూసాపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

వినాయక చవితి సందర్భంగా కూకట్‌పల్లిలోని వినాయక మండపం వద్ద శుక్రవారం బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం, రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుర్మయ్య గారి నవీన్ ఎమ్మెల్సీ, ప్రముఖ వ్యాపారవేత్త కె. కొండల్‌రావు సౌజన్యం అందించారు.వినాయక స్వామివారికి ప్రత్యే క పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపి ణీ చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, భక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

రక్తదానం ద్వా రా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయ వచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బజరంగ్ వినాయక భక్త బృందం సభ్యులు సుదర్శన్‌రావు, కార్తీక్‌రావు, సురేష్, భాస్కర్, పాలమూరు మాణిక్‌రెడ్డి, మోలుగు శ్రీను, ఎంఎస్‌పీ రావు, అప్పారావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# సమస్యలు విన్నవించడానికి వెళ్తే..గెంటేసారు..

**- కలెక్టర్ పై అసభ్య పదజాలం వాడలేదు..**
**-సిసీ ఫుటేజి బహిర్గతం చేసి చర్యలు తీసుకోవాలి**
**-బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి**

**వికారాబాద్, ప్రభాతవార్త:** బిజెపి మెడికల్ సెల్ తరఫున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల విషయమై కలెక్టర్ కు విన్నవించేందుకు వెళ్ళితే..గెంటేశారని బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2012 సంవత్సరంలో వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో తాను ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన సమయంలో ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో బ్లడ్ బ్యాంకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్‌గా ఉన్నందున తాను జిల్లా ఆసుపత్రిని, ఏరియా ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంకు నిర్వహణ, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళేందుకు కలెక్టర్‌ను కలిసేందుకు బిజెపి నాయకులతో కలిసి వెళ్ళడం జరిగిందని, ఆ సమయంలో తనను, బిజెపి నాయకులను పోలీసుల ద్వారా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి తమపై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సరైనదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కలెక్టర్ ను దుర్భాషలాడామంటూ అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. తాము ఏవైన నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లైతే సీసీ ఫుటేజి బహిర్గతం చేసి, తగు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. మెడికల్ కళాశాలకు చైర్మన్ కలెక్టర్ ఉన్నందున, బ్లడ్ బ్యాంకు సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కలెక్టర్ పై ఉందని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జిల్లా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకుతో పాటు అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి, జిల్లా ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు కల్పించే వరకు రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కేసులు పెడితే బెదిరే ప్రసక్తి లేదని, ప్రజా సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద్ రెడ్డి, ధార్మిక సెల్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మయ్య, సుధాకర్ ఆచారి, బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీకాంత్, స్రవంతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి

# భూభారతి భూ సర్వేలకు సహకరించాలి

**- భూ కొలతలు పకడ్బందీగా నిర్వహించాలి- పైలట్ ప్రాజెక్టు కింద ఏట్ల ఎర్రవల్లి రెవెన్యూ పరిధిలో కొలతలు- చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి**

**షాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి భూ సర్వేలకు రైతులందరూ సహకరించాలని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి కోరారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ నర్సింలు అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ అన్వర్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆర్డీఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యల్లో చాలా వరకు సరైన కొలతలు, హద్దుల నిర్ధారణతో పరిష్కరించవచ్చని తెలిపారు. గతంలో జరిగిన భూ సర్వేల్లో తలెత్తిన సమస్యలను సరిచేసేందుకు ప్రభుత్వం భూభారతి కార్యక్రమంలో భాగంగా భూ సర్వేలు చేపడుతోందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఏట్ల ఎర్రవల్లి రెవెన్యూ పరిధిలో భూముల కొలతలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, హద్దులను పరిశీలించుకుని సర్వే ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో రైతులకు భూభారతి భూ సర్వేలపై అవగాహన కల్పిస్తున్న చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి, తహసీల్దార్ అన్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి తదితరులు.

## దళితులను కించపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, దళిత, గిరిజన నాయకులు డిమాండ్**

**నందిగామ, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో దళితులు అడుగుపెట్టిన నేపథ్యంలో అక్కడి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపు నీళ్ల, పాలతో నేలను శుభ్రం చేయడం ద్వారా దళితులను కించపరిచేలా వ్యవహరించారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నందిగామ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, తాటిగడ్డ తండా గిరిజన యువనేత జటావత్ శ్రీను నాయక్ , నందిగామ జై భీమ్ యూత్ పబ్బతి కరుణాకర్, మండల వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు శివగల్ల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎర్రగారి రమేష్, శివగళ్ళ సుమన్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫామ్ హౌస్ పరిసరాలు శుద్ధి చేయడంతో పాటు దళితుల మనోభావాలను దెబ్బతీస్తూ, అవమానపరిచేలా మాట్లాడిన మహిళలు,వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పసుపు నీళ్ల చల్లడమే కాకుండా ఇంతటి దుర్మార్గపు బావాజాలంతో మాట్లాడి మానసిక్షోభకు గురి చేశారు, రాబోయే ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి దళితులంతా రెడీగా ఉన్నారని వారు గుర్తు చేశారు.


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**కొడంగల్,సెప్టెంబరు 18ప్రభాతవార్త:**
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ అన్నారు.శుక్రవారం మండల విద్యాధికారి రాంరెడ్డి అధ్యఓతన నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముక్య అతిధిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మేన్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగ అభివృద్ధికి,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను వాలువాలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు.సన్మానం పొందిన ఉత్తమ ఉపాద్యాయులు రావులపల్లి ఉన్నత పాఠశాల ఎస్ఏ నర్సిములు,రుద్రారం డి.కాశప్ప(ఎస్ఎ),కొడంగల్ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల టీ.పూర్ణిమ(ఎస్ఎ)చిట్లపల్లి పాఠశాల (గోవర్దన్ ఎస్ఏ)కె.జ్యోతి(సిఆర్‌టికేజీబీవీ కొడంగల్)ఎం.మహేశ్వరీ(ఎస్‌జిటి రావులపల్లి)ఇ.ప్రియదర్శిని(ఎస్‌జిటి పర్సాపూర్)వెంకటయ్య(ఎస్‌జిటి కొడంగల్)నసీమ్ బాను(ఎస్‌జిటి ఉర్దు హస్నాబాద్)ఎ.శ్యామలమ్మ(ఎస్ఎ కొడంగల్)చంద్రశేఖర్, ప్రేమలత,సుమతి, ఆర్.అనంద్‌రావు,యేసురత్నం,నర్సిములు,చంద్రశేఖర్,మురళీధర్,సి.నారాయణ,వెంకటశం,రత్నకళ తదితర ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు అబ్దుల్ హక్,నర్సింగ్,పృధ్వీసింగ్,విష్ణుకుమార్,అలీబాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి


మహిళా సంఘానికి చెక్కును అందజేస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ.

**నందిగామ, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** కోటి మంది మహిళలను కోటీశ్వరులం చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి లక్షంగా పెట్టుకున్నారని, ఆ దిశగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుకు సాగుతున్నారని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ గ్రామ వివో 1 శ్రీహరి సాయి మహిళా సంఘం సభ్యురాలు సార పద్మకు నేషనల్ రూరల్ లవ్లీ వుడ్ మిషన్ పథకం కింద రూ.50 వేల చెక్కును సర్పంచ్ కొమ్ము కృష్ణ , ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శివగళ్ల సురేష్, ఏపిఎం భగవంతు, సీసీ అమృత, గ్రామ సంఘం అధ్యక్షురాలు కల్పన, వివో ఏలు శోభ, అమృత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**షాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని ఎమ్మెల్యే కాలె. యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ లో రైతు వేదికలో రైతులకు ఉచితంగా తెల్లకుసుమ విత్తనాలను సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ లతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుసుమ పంట సాగుతో రైతులకు మంచి దిగుబడితో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, సాగు సలహాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించడంతో పాటు వ్యవసాయశాఖ అధికారుల సూచనలను పాటిస్తూ పంటలను సాగు చేయాలని కోరారు. అనంతరం రైతులకు తెల్లకుసుమ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయచంద్ర, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటారెడ్డి, సర్పంచులు అశోక్, సందీప్ గౌడ్, సబితాగోవర్దన్ రెడ్డి, నవనీతస్వామి, స్వరూపమహేందర్రెడ్, రాజేందర్ రెడ్డి, పెంటయ్య, రైతులు పాల్గొన్నారు.

## 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు పంపిణీ

**షాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు అండగా నిలిచి దాతృత్వాన్ని చాటుకున్నారు హైదరాబాద్‌కు చెందిన జ్యోతి రెడ్డి. కేశవగూడలోని ఎంపీపీఎస్ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు శుక్రవారం స్పోర్ట్స్ డ్రెస్‌లు, బూట్లను ఆమె అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి క్రీడా దుస్తులు, బూట్లు అందించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జ్యోతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవగూడ సర్పంచ్ ఒగ్గు రాజయ్య, ఉపసర్పంచ్ లావణ్య, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాంప్లెక్స్ హెచ్ఎం బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి, ఉపాధ్యాయుడు పాండు తదితరులు పాల్గొన్నారు.

## నీటి లీకేజీకి మరమ్మత్తులు చేయాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్‌లో మంచినీటి లీకేజీకఇ మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరారు. సంస్కృతి కళాశాల రోడ్డులో మిషన్‌భగీరథ నీటి పైపులైను వద్ద నీరు లీకేజీ అవుతుండటంతో త్రాగునీరు కలుషితం అవుతుందని వాపోయారు. మ్యాన్‌హోల్ వద్ద గత నెలరోజులుగా నీరు లీకేజీ అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. నీటి లీకేజీపై సంబంధిత అధికారులు, సిబ్బందికి తెలియజేసినా ఏలాంటి స్పందన లేదని మున్సిపల్ అధికారులు పరిశీలించి తగిన మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు కోరారు.


కొండాపూర్‌లో నీటిలీకేజీ అవుతున్న దృశ్యం

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన హెచ్‌ఎంకు ఘన సన్మానం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కేశవగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కుర్చీని బహూకరించారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం బాల రాజు మాట్లాడుతూ పాఠశాలలో గతంలో ఎనిమిది మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం 50 మంది విద్యార్థులకు చేరడం అభినందనీయమన్నారు.



# నిమజ్జన కేంద్రం పరిశీలన

**ఆమనగల్లు,సెప్టెంబరు18, ప్రభాతవార్త:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో చివరిఘట్టంగా నిర్వహించే గణనాథుల నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని మహేశ్వరం డీసీపీ కె. నారాయణరెడ్డి అన్నారు. అనువైన రహదారులు, విద్యుత్, క్రేన్, త్రాగునీరు, సిబ్బంది వంటి చర్యలు పగడ్బంధీగా చేపట్టాలని ఆయన సూచించారు. మహేశ్వరం ఏసిపి జానకిరెడ్డితో కలిసి శుక్రవారం డీసీపీ నారాయణరెడ్డి ఆమనగల్లు పట్టణంలో పర్యటించారు. స్థానిక ఎస్‌హెచ్‌ఓ సంద వెంకటేశ్వర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్ సంతోష్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై నిమజ్జన కార్యక్రమానికి తీసుకునే భద్రత చర్యల గురించి చర్చించారు. మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులతో కలిసి స్థానిక సురసముద్రం చెరువును పరిశీలించారు. చెరువు వద్ద జరిగే నిమజ్జన కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రతప్రమాణాలపై సలహాలు, సూచనలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కల్గకుండా సౌకర్యవంతంగా కేంద్రాన్ని అందుబాటు ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా నిమజ్జనం జరిగే రోజున బందోబస్తు కొరకు అదనపు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు డీసీపీ నారాయణరెడ్డి తెలిపారు. అలాగే మున్సిపాలిటీ తరపున తీసుకుంటున్న ఏర్పాట్ల గురించి చైర్మన్ పత్యానాయక్ వివరించగా డీసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, ఎనుముల రమేశ్, ఎర్రవోలు మహేశ్, మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, షరీఫ్ తదితరులు ఉన్నారు.


చెరువును పరిశీలిస్తున్న డిసిపి నారాయణరెడ్డి


నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎసిపి

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** ఫరూఖ్‌నగర్‌లోని బొబ్బిలి చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ సీతారాం, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎసిపి లక్ష్మీనారాయణ సూచించారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలకు అవసరమైన సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, శ్రీశైలం గౌడ్, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమం

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలో స్థానిక శ్రీ బి,ఎ,ఎం డిగ్రీ కళాశాలలో కళాశాలలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు.

**విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో..**

విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఐదో రోజు బీఏఎమ్ విద్యార్థులు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించి, విద్యార్థులు, అధ్యాపకులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భవాని శంకర్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి, విద్యార్థులకు జ్ఞానం, ఏకాగ్రత, విజయాన్ని ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకలను కళాశాలలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ వి.విశ్వనాథ్, మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సుఖసంతోషాలతో, విజయాలతో నిండాలని గణనాథుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కరుణాకర్ నిజ లింగం రఘు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను





# హకీంపేట్‌లో గణనాధునికి ప్రత్యేక పూజలు


హకీంపేట్-ఫేజ్2 కాలనీలో వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు, భక్తుల దృశ్యం



**శామీర్‌పేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త**
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్న దాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట డివిజన్ పరిధిలోని హకీంపేట్ ఫేజ్-2కాలనీ, దేవరయాంజాల్, ఉప్పరిపల్లి గ్రామాల్లో వినాయకుల మండపాల వద్ద భక్తి శ్రద్దలతో పూజలు ఘనంగా జరిగాయి. ఆ తరువాత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పాల్గొని వినాయక మండపాలను సందర్శించి వినాయక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ఆ తరువాత అన్నదాన ప్రసాద పంపిణీ కార్యక్రమంలో బి.జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉత్సవ కమిటీ నాయకులు రవీందర్‌గౌడ్, పలువురు నాయకులు, యువకులు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మజ్జనానికి తరలిన గణనాధుడు

**కొడంగల్,సెప్టెంబరు 18ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణనాధుడు నిమ్మజ్జనానికి తరలించారు.ఈనెల 14న మున్సిపల్ కార్యాలయంలో ప్రతిష్టించిన వినాయకుడు ఐదు రోజుల పాటు భక్తిశ్రద్దలతో పూజలందుకొని శుక్రవారం సాయంత్రం నిమ్మజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా వినాయక నిమ్మజ్జనం సందర్భంగా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,మున్సిపల్ కౌన్సిలర్‌లు,కార్యాలయ సిబ్బంది వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయకుడిని ప్రతిష్టించి ఆటాపాటలతో నిమ్మజ్జనానికి తరలించారు.మెప్మా సిబ్బంది,కార్యాలయ మహిళా సిబ్బంది కొలాటాలు,భక్తి గేయాలతో ఆటాపాటల నడుమ గణనాధుడినికి నిమ్మజ్జనానికి తరలించారు.

## ఎదులాబాద్‌లో వినాయక నిమజ్జనం ప్రారంభం

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ లక్ష్మినారాయణ చెరువు (మినిట్యాంక్‌బండ్)లో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రారంభం అయ్యింది. గత ఐదు రోజులుగా నిత్య పూజలు చేసిన భక్తులు లంబోధరునికి నిర్వహకులు వీడ్కోలు పలుకుతున్నారు. ఘట్‌కేసం ఇన్‌స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య నిమజ్జనం జరుగుతుంది. ఎస్ఐ ఎ.శేఖర్ నిమజ్జన విధుల్లో ఉండి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. రెండు క్రేన్ సహాయంతో విగ్రహాలను చెరువులో వదిలిపెడుతున్నారు. మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్, ట్రాఫిక్, పోలీసు సిబ్బంది నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. బ్యాండ్ మేళాలు, యువకుల నృత్యాలు, కేరింతలు, జైబోలో గణేశ్ మహరాజ్‌కి జై, గణపతిబొప్ప మోర్య అనే నినాదాల మధ్య వాహనాలలో వినాయక ఊరేగింపు సాగుతున్నది. విగ్రహాల వెంట చిన్నపిల్లలు, మహిళలు ఉత్సాహంగా వచ్చి నిమజ్జనంలో పాల్గొంటున్నారు. విద్యుత్ అధికారులు చెరువు కట్టపై పలు చోట్ల వెలుతురు వచ్చేలా లైట్లు ఏర్పాటు చేశారు. ఉప్పల్, నాగోల్, రామంతాపూర్, అంబర్‌పేట్, హబ్సీగూడ, నాగారం, చిల్కానగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, అన్నోజీగూడ, నారపల్లిల నుంచి వినాయక విగ్రహాలను ఎదులాబాద్‌కు తరలించారు. చెరువు పరిసరాల్లో ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నియంత్రించే చర్యలు చేపట్టారు.


చెరువులో క్రేన్‌తో వినాయక నిమజ్జనం చేస్తున్న దృశ్యం

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**కొత్తగా ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల**

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరిత వెల్లడి మార్చి 2027లో ఖాళీ కానున్న తెలంగాణ శాసనమండలి గ్రాడ్యుయేట్ స్థానాలకు కొత్తగా ఓటర్ల జాబితా తయారీకి ముందడుగు పడింది. మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదా షెడ్యూల్‌ను షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఎన్ఆర్ సరిత మరియు సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శుక్రవారం పత్రికాముఖంగా విడుదల చేశారు.
కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం 01.11.2026 నాటికి అర్హత కలిగిన పట్టభద్రుల ఆధారంగా ఈ కొత్త జాబితాను సిద్ధం చేయనున్నారు.

**ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్ వివరాలు..**
అక్టోబర్ 15 మరియు అక్టోబర్ 25
**ఫారం18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ:**
6 నవంబర్ 2026 (శుక్రవారం)
**డ్రాఫ్ట్ (ముసాయిదా) ఓటర్ల జాబితా ప్రచురణ:**
25 నవంబర్ 2026 (బుధవారం)
**అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ గడువు:**
25 నవంబర్ 2026 నుండి 10 డిసెంబర్ 2026 వరకు
**అభ్యంతరాల పరిష్కారం:**
25 డిసెంబర్ 2026 నాటికి తుది (ఫైనల్) ఓటర్ల జాబితా ప్రచురణ: 30 డిసెంబర్ 2026 (బుధవారం)

**పాత ఓటర్లు కూడా మళ్లీ అప్లై చేయాల్సిందే!**
గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా తప్పనిసరిగా సవరించిన ఫారం18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, పాత ఓటర్ల వివరాలను నేరుగా పరిగణించబోమని అధికారులు స్పష్టం చేశారు. అర్హులైన గ్రాడ్యుయేట్లు సీఈఓ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా సమీపంలోని ఈఆర్వో, ఏఈఆర్ఓ కార్యాలయా ల్లో అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను (డిగ్రీ సర్టిఫికెట్లు) జతచేసి నేరుగా లేదా పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## అంగన్వాడీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ ప్రవీణ్ కుమార్

**కుల్కచర్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** అంగన్వాడీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంల్లో అంగన్వాడీ కేంద్రానికి పోషకమాసం సందర్భంగా సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఫౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీకి వచ్చే చిన్నారులకు నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని సర్పంచ్ సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని తెలిపారు.

### బిఆర్ఎస్ నేత తండ్రి అంతియ యాత్రలో ఎమ్మెల్యే

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ అన్నోజిగూడకు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, తెలంగాణ ఉద్యమ కారుడు బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి సాయిరెడ్డి తండ్రి సింగిరెడ్డి బుచ్చిరెడ్డి గురువారం అకాలమరణం పొందడంతో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డిలు అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబసభ్యులకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుమారుల్లో ఒకరు బిఆర్ఎస్‌నేత కాగా మరొకరు కాంగ్రెస్ డివిజన్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డికాగా మృతుడి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేతో పాటు డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పెద్దఎత్తున అంతిమయాత్రలో పాల్గొని తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## అబద్ధాలతో చరిత్రను మార్చలేరు

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 వాస్తవ చరిత్ర వక్రీకరణలు అనే అంశంపై స్థానిక పెన్షనర్స్ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ హాజరై 1946 జూలై 4 నుండి 1951 అక్టోబర్ దాకా జరిగిన సాయిధ రైతాంగ పోరాటం ఆనాటి నిజాం నవాబుల పాలనలో రాజ్యానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవ హరించిన భూస్వాములు, జాగిర్దారులు, జమీందారులు, దేశము కులు ప్రజలపై తీవ్రమైనటువంటి అణిచివేతకు పీడనకు పాల్పడి తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురి చేశారు .అదే సమయంలో నిజాం ప్రైవేటు ఆర్మీ రజాకార్లు వీరికి తోడై ప్రజలపై మరింత దౌర్జన్యాలకు ,దోపిడీలకు పాల్పడి చిత్రహింసలకు గురి చేశారు. ఇలాంటి సందర్భంలో ప్రజలకు గత్యంతరం లేక దొరలకు, భూస్వాములకు, దేశముకులకు, జాగిర్దారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రజలకు కమ్యూనిస్టులు తోడై ఆంధ్ర మహాసభ ద్వారా పోరాటాన్ని సాయుధ పోరాటంగా రూపొందించి కొనసాగించారు. ఆ క్రమంలో గ్రామాలలో ఉన్నటువంటి దొరలు, జాగిర్దారులు, జమీందారులు, భూస్వాములు పోరాటానికి తలవంచి పల్లెలు వదిలి పట్టణానికి పారిపోయారు. అలా జరిగిన పోరాటం ద్వారా దొరల ఆధీనంలో ఉన్నటువంటి భూములను ప్రజలకు పంచడం జరిగింది. ప్రజా పోరాటం విజయం సాధించింది. నిజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ లొంగిపోయే దశలో భారత ప్రభుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నాటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్యంపై ఆపరేషన్ పోలో చేపట్టి కమ్యూనిస్టుల పోరాటం ఇలాగే కొనసాగితే భారతదేశానికి ముఖ్యంగా భూస్వాములకు, జాగిర్దారులకు, జమీందారులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని భావించి ఎలాగైనా సరే కమ్యూనిస్టు భావజాలాన్ని ఎదగకుండా చేయాలని కమ్యూనిస్టులపై కమ్యూనిస్టులకు మద్దతుగా నిలిచిన ప్రజలపై భారత సైన్యము విపరీతమైనటువంటి అణిచివేతకు పాల్పడింది. ఆ సైన్యం నిర్వహించినటువంటి అణిచివేతలో దాదాపు 4,000 మంది కమ్యూనిస్టులు ప్రజలు అమరులయ్యారు. వీరోచితమైన పోరాటం ద్వారా సాధించుకున్నటువంటి భూములను తదనంతర కాలంలో ప్రజలు కోల్పోవలసి వచ్చింది. ఇది వాస్తవ చరిత్ర. దీనిని కొన్ని రాజకీయ పార్టీలు రాజు ముస్లిం గనుక ప్రజలు హిందువులు కనుక హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికారం కోసం హిందూ ముస్లిం కొట్లాటగా ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కార్యదర్శిలు కే వెంకటయ్య, జి శివారెడ్డి, వీరితో పాటు దాదాపు 70 కి మందికి సభ్యులు హాజరు కావడం జరిగింది.



మాట్లాడుతున్న ఆదిమూలం వెంకట్

### బీరం లక్ష్మారెడ్డికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి నివాళి

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి మృతి విషయం తెలుసుకున్న వెంటనే కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చేరుకున్న చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆకాంక్షి ంచారు.

## దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది..!

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలో చటన్ పల్లి గ్రామంలోటీమ్ బాల గణేష్ మండల్ వద్ద గణనాథుడు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కాలనీ వాసులు పీసరి శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మహత్తరమైన సేవ అని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్ కౌన్సిలర్ పెంటయ్య మురళీమోహన్ అప్పి చందు లాల్, మాజీ కౌన్సిలర్ చేగురి రాజేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2కోట్ల నిధులతో సిసిరోడ్లు

-భూమిపూజ చేయనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబరు18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 2కోట్ల నిధులతో సిసిరోడ్లు నిర్మిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం పర్యటించి సిసిరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణాభివృద్ధి నిధులు క్రింద రూ. రెండుకోట్లతో సిసిరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతోమాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 8వార్డు సంకటోనిపల్లి, పట్టణంలోని బిసి కాలనీలో సిసిరోడ్లకు రూ. 40లక్షలు, 9వవార్డు శ్రీకాంత్‌కాలనీకి రూ. 40లక్షలు, 10వవార్డు విఠాయిపల్లి, పెంటతండాకు రూ. 50లక్షలు, 11వవార్డు పద్మశాలికాలనీలో రూ. 30లక్షలు, 12వార్డు శాంతినగర్‌కాలనీకి రూ. 40లక్షలు మంజూరయ్యాయని చైర్మన్ వివరించారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు చైర్మన్ పత్యానాయక్ తెలిపారు. సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజీలు, త్రాగునీరు, విద్యుత్ దీపాలు వంటి పనులతో పాటు ఇతర ప్రజావసరాలు తీర్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆయన వివరించారు. దశలవారీగా మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు అభివృద్ధితోపాటు ధీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

**ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండ**

**..కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**

ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 2కోట్లతో నిర్మించబోతున్న సిసిరోడ్లకు భూమిపూజ చేయడానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగంలు కోరారు. నాయకులు, కార్యకర్తలతోపాటు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. అలాగే పలుకాలనీలో ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రజలతో ముఖాముఖీగా కలవనున్నారని తెలిపారు.



# షాద్‌నగర్‌లో 498 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లక్కీడ్రా



లక్కీడ్రా తీస్తున్న ఆర్డీవో సరిత

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు శుక్రవారం లక్కీ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు. షాద్‌నగర్ పరిధిలో మొత్తం 1,700 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించగా, గతంలో 1,157 ఇళ్లకు లక్కీ డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను అందజేశారు. మరో విడతలో భాగంగా శుక్రవారం 498 ఇళ్లకు డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఆర్. సరిత, ఫరూక్‌నగర్ తహసీల్దార్ నాగయ్య, డీఈ సురేష్ తదితర రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో డ్రా ప్రక్రియను నిర్వహించారు. షాద్‌నగర్ పరిధిలోని సోలీపూర్, గుండ్లకుంట శివారు, దూసకల్ శివారు ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎంపికైన లబ్ధిదారులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



24గంటలు కరెంట్‌ను అందించాలని రైతుల ధర్నా చేస్తున్న దృశ్యం

## రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

-చౌడాపూర్ మండల కేంద్రంలో రైతుల ధర్నా

చౌడపూర్ సెప్టెంబరు 18 ప్రభాతవార్త :

రైతులకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయట్లేదని, 24 గంటల కరెంటును రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు ధర్నా చేపట్టారు.. శుక్రవారం చౌడపూర్, మందిపల్ గ్రామాల్లో వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, కరెంటు సమయానికి రాక బోరు మోటర్ లు కూడా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చౌరస్తా నుంచి సబ్ స్టేషన్ వరకు రైతులు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు.. ఏఈ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిని కలిసి రైతులు మెమోరాండం అందించారు.. అనంతరం ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి రైతుల సమస్యలను వివరించి, సమస్యలను పరిష్కరించే చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందించారు.. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బోయిని బాల్ రాజ్, బోయిని నర్సిములు ,కటారి శంకరయ్య, చాకలి యాదయ్య ,గూడెం చెన్నయ్య, కుంటి సిద్దు , గూడెం మల్లయ్య, సన్యాసి రవి, ఎరుకలి రవి ,బోయిని మల్లేష్, రెబ్బనామాని నర్సిములు , పాపయ్య సంటి అంజయ్య ,బొర్రా అంజనయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి-ఎఇకి మొర

**శామీర్‌పేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:**

వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో కోతలు విధించకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్నాల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో బికెఎస్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కిసాన్ సంఘ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అదే విధంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని, వ్యవసాయ రంగానికి విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలని, నాణ్యతగా అందించాలని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ అలియాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బికెఎస్ నాయకులు ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట్ మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె.సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెసర నరసింహ్మారెడ్డి, సీతారాంరెడ్డి, రాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు, నాగరాజు, నాగేశ్, ఇంద్రసేనారెడ్డి, మరి కొందరు రైతులు సందర్శించి సమస్యలను అలియాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ వెంకటనారాయణను కలిసి వివరించారు. ఈ సందర్భంగా బికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్నాల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట్ మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ న భ్యులు కె. సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్ భగవాన్ బలరాంను అధిష్ఠాన దైవంగా స్వీకరించిందని, వారు స్వయంగా నాగలిని ఆయుధంగా ధరించి గో ఆధారిత వ్యవసాయం ద్వారా ఫౌష్టికాహారాన్ని అందించి చక్కటి పౌరులను తయారు చేశారన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ దేశాన్ని కుటుంబంగా భావించి ప్రధాన రంగమైన వ్యవసాయాన్ని చేస్తూ జీవనం సాగిస్తున్న రైతాంగాన్ని ఏకం చేసి వారిలో ఐకమత్యం చేసి ఒక సంఘటన శక్తి నిర్మాణం చేసుకోవటం జరుగుతుందన్నారు. తద్వారా మన సమస్యలను మనమే తీర్చుకోవాలని దీనికై హరేక్ కిసాన్ హమారా నేతాహై అనే పద్ధతిలో సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారానికి నిరంతర ప్రయత్నం చేయాలని, తద్వారా ప్రభుత్వాలను శాసించే పద్ధతిలో రైతులుగా ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బికెఎస్ రైతు నాయకులు కౌకుంట్ల సురేందర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.



అలియాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బికెఎస్ రైతు నాయకులు సందర్శించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసిన దృశ్యం



బాబగూడలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం సందర్భంగా కిసాన్‌సంఘ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్నాల వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, రైతుల దృశ్యం

## ఆర్డీఓని కలిసిన మొండి గౌరెల్లి రైతులు

**యాచారం, సెప్టెంబర్ 18 ,ప్రభాతవార్త:**

అర్హులందరికీ న్యాయం చేయాలని రెడ్డిని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డిని మొండి గౌరెల్లి భూ భావిత రైతులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా భూనిర్వాశిత రైతులు మాట్లాడుతూ.. గతంలో,127 68, 19 సర్వే నెంబర్లు పేపర్లో విడతల్ వారిగా , అవార్డు ఇస్తామని, పేపర్లో రావడం జరిగిందన్నారు. శుక్రవారం రోజు రైతులందరూ కలిసి అవార్డు ఒకేసారి ఇవ్వాలని మాట్లాడడం జరిగిందని ఆర్డీవో మాట్లాడుతూ మూడు 19 ,127 ,68 సర్వే నెంబర్లకు, ఒకేసారి అవార్డు ఇస్తామని, సానుకూలంగా స్పందించి నట్లు పేర్కొన్నారు.



ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డితో మొండి గౌరెల్లి సర్పంచ్ బాధిత రైతులు



### అన్నోజిగూడ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా విజయ్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ అన్నోజిగూడ గ్రామశాఖ కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటీని నియమించినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేశ్ శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. అన్నోజిగూడ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పడమటి విజయ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటుగా గొల్లపల్లి సాయిచారి, ఉపాధ్యక్షులుగా కె. సురేశ్, ఎస్. వినయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నానావత్ చరణ్‌నాయక్, కార్యదర్శులుగా కె. సురేశ్‌కుమార్, శివ కుమార్, జి. రామ్‌నాయక్, కోశాధికారిగా డి. రాజ్‌రాతన్, సంయుక్త కార్యదర్శులుగా కె. నరేశ్, గోపిలను నియమించినట్లు తెలిపారు.

### ప్రతి ఇంటికి తాగు నీరు అందించడమే లక్ష్యం

**కుల్కచర్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:**

గ్రామంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించడమే లక్ష్యమని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కుసుమసముద్రం గ్రామంల్లో స్థానికులతో కలిసి హర్ ఘర్ జల కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడంతోపాటు, నీటిని వృథాచేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు సాంకేతిక పరిజ్ఞానం శిక్షణ అవసరం

పిఎసిఎస్ చైర్మన్ భీంరెడ్డి

**కుల్కచర్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించాలని పిఎసిఎస్ చైర్మన్ భీంరెడ్డి, ఎఎంసి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. ఆత్మ కమిటి ఆధ్వర్యంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ శిబిరాన్ని రతువేధికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయం ఆధునిక పద్దతుల వినియోగం, నూతన సాంకేతికతతో సాగు చేపట్టడం, పంటల దిగుబడిని పెంచుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచ్ ఆంజిలయ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిఒక్కరు తమ ఓటును నమోదు చేయించుకునే అవకాశం ఉంది

**పూడూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతిఒక్కరు తమ ఓటును నమోదు చేయించుకునే అవకాశం ఉందని ఎంపిడిఓ పాండు పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామ పంచాయతీ కారాలయంలో సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య సమక్షంలో ఓటర్ల సవరణ జాబితా (ఎస్ఐఆర్)పై అభ్యంతరాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి (ఎస్ఐఆర్)సర్ పై వచ్చిన వినతులను సర్టిఫికెట్ల ద్వారా సిర్ధారించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయన్న, జిల్లా బిజెపి నాయకులు అనీల్, సుదర్శన్, కార్యదర్శులు గోవిందు, రాజేందర్‌గౌడ్, మోహన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంచ జన్య సంకల్ప సభ విజయవంతం చేయండి




గోడపత్రికని విడుదల చేస్తున్న దృశ్యం

**మొయినాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పంచ జన్య వాల్ పోస్టర్ విడుదల చేశారు ఈనెల ఆదివారం 20వ తేదీన కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలో కాలేజ్ గ్రౌండ్ లో పంచ జన్య సంకల్ప సభ విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ ప్రజాపతి, టీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచ జన్య సంకల్ప సభ ఉద్దేశం రాష్ట్రంలో అందరు సామాజికంగా అందరూ సమానంగా ఉండాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వస్తే పంచ జన్య ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి వ్యవసాయం సామాజిక న్యాయం సాధ్యమైతుందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవుతుందని రానున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వారు అన్నారు ఈ సభకు చేవెళ్ల నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సహాయ కార్యదర్శి ఏనుగుల సంజీవరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి అన్వర్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపల్ కోశాధికారి షేక్ మొహమ్మద్ నూర్ భాయ్, టిఆర్ఎస్ పార్టీ మైనబాత్ మండల ప్రధాన కార్యదర్శి బొక్క సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మద్యపాక శ్రీకాంత్ సాగర్, సయ్యద్ యాహియ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి

**షాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** రేడియల్ రోడ్డు కూడలి ఏర్పాటుతో తమ ఇండ్లు, ఆస్తులు నష్టపోతున్నామని సం కేపల్లిగూడ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే కాలెయాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... సంకేపల్లిగూడ, శేరిగూడ గ్రామాల వద్ద రేడియల్ రోడ్డు కూడలి ఏర్పాటు చేసేందుకు 46 ఎకరాల 21 గుంటల భూమిని సేకరించేందుకు చర్యలు చేపడుతున్నారని, ఇందులో తమ ఇండ్లు, పొలాలు పోతున్నాయని అన్నారు. గ్రామస్తులకు ఇండ్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని చూడాలని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీటీసీ కుమ్మరి చెన్నయ్య, రైతులు రాజేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్రెడ్డి, శ్రీనివాస్డి, నర్సింహారెడ్డి, శివరాములు, రజిత, తదితరులు పాల్గొన్నారు.



### మండపం నిర్మాణానికి నీలం రాము రూ.33వేలు విరాళం

**యాచారం, సెప్టెంబర్18, ప్రభాతవార్త :**

అపద కాలంలో మొదటి దైవం విగ్నేషునికి మొక్కలు మొక్కితే తీరుతాయని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాములు అన్నారు. యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాములు రూ. 33,000 విరాళంగా అందజేశారు. తన కుమారుడు షణ్ముఖ తేజ్ పుట్టినరోజు సందర్భంగా నీలం రాము దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీలం రాములు మాట్లాడుతూ.. గ్రామంలో యువకులు భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, యువత ఇలాంటి సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. తన కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న నీలం రాము కుటుంబ సభ్యులు

### డంపింగ్ యార్డ్ పొగలు,దుర్వాసనలు నివారించాలి

**జవహర్‌నగర్, సెప్టెంబరు18, ప్రభాత వార్త:** డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న పొగలు, దుర్వాసనలను వెంటనే నివారించాలని డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమా మహేష్ డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ పరిధిలోని కార్మికనగర్‌లో గత రెండు రోజులుగా పట్టపగలే దట్టమైన పొగలు కమ్ముకుంటున్నాయని, మురుగునీటి నుంచి వెలువడుతున్న నురుగు గాలిలో తేలుతూ ఇళ్లలోకి చేరడంతో తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పొగలు, దుర్వాసనల కారణంగా కళ్ల మంటతో పాటు శ్వస సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గతంలోనూ మురుగునీటి పైప్‌లైన్ ధ్వంసం చేసి కార్మికనగర్ వైపు మురుగునీటిని వదిలిన ఘటనలు జరిగాయని వారు ఆరోపించారు. డంపింగ్ యార్డ్ విస్తరణ కోసం కార్మికనగర్ ప్రజలను తరలించేందుకు రాంకి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ, ఇలాంటి చర్యలను ఖండించారు. కార్మికనగర్‌లోని పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురికాకుండా తగిన ఆరోగ్య, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ప్రజా అందోళన చేపడతామని హెచ్చరించారు.

### ఫరూక్‌నగర్ హైస్కూల్లో ఎన్‌సిసి విద్యార్థులకు టిబి ముక్త భారత్‌పై అవగాహన

**షాద్‌నగర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** ఫరూక్‌నగర్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా టీబీ ముక్త భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులు, సంస్థలు, యువత, విద్యాసంస్థలు టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. క్షయవ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని తెలిపారు. దీర్ఘకాలంగా దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చని చెప్పారు. రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉన్నవారు తప్పనిసరిగా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎన్‌సీసీ విద్యార్థులు టీబీపై అవగాహన ర్యాలీలు నిర్వహిం చడం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేయడం, కుటుంబాలు మరియు పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవ గాహన కల్పించడం, అనుమానితులను ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేలా ప్రోత్స హించడం వంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శ్రీనివాసులు తెలిపారు. టీబీ రోగుల పట్ల వివక్ష చూపకుండా వారికి సహకరించాలని, చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా పూర్తిగా కొనసాగించేలా ప్రోత్స హించాలని సూచించారు. టీబీని దాచకండి.. పరీక్ష చేయించుకోండి. చికిత్సను మధ్యలో ఆపకండి.. పూర్తిగా తీసుకోండి. టిబిరోగిని దూరం చేయకండి.. చేయూతనివ్వండి. మనమంతా కలిసి నిర్మిద్దాం.. టీబీ ముక్త భారత్" అని ఆయన పిలుపునిచ్చారు. డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ టీబీకి ప్రస్తుతం సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు మందులను సరైన మోతాదులో, నిర్ణీత కాలం పాటు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. వ్యాధి తీవ్రతను బట్టి సాధారణంగా ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం చికిత్స కొనసాగవచ్చని తెలిపారు. కొన్ని రకాల టీబీ బ్యాక్టీరియాలు సాధారణ మందులకు స్పందించకపోవచ్చని, దీనిని ఔషధ నిరోధక టీబీగా పరిగణిస్తారని చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, నిపుణుల పర్యవేక్షణలో తగిన చికిత్స అందిస్తారని వివరించారు. చికిత్సతో పాటు పోషకాహారం తీసుకోవాలని, మందులను సమయానికి వేసుకోవాలని, పొగతాగడం, మద్యం సేవించడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. దగ్గు, తుమ్ములు వచ్చినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, టిబి సూపర్‌వైజర్ రవికుమార్, పాఠశాల ఎన్‌సీసీ మాస్టర్ విష్ణువర్ధన్, పిపి యూనిట్ ఆశా కార్యకర్తలు, ఫరూక్‌నగర్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

### ఎస్‌టియుటిఎస్ 80 వసంతాల వైభవోత్సవ వేడుకలు

**కీసర, సెప్టెంబరు18, ప్రభాతవార్త:**

ఎస్‌టియుటిఎస్ 80 వసంతాల వైభవోత్సవ వేడుకల గోడ పత్రికను శుక్రవారం కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ సంక్షేమం, ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1946లోనే ఏర్పడిన కాలం నుంచి నేటి తెలంగాణ వరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సర్వీసు నిబంధనలు, డిఏ, పీఆర్‌సి అప్రెంటిస్ రద్దు తదితర హక్కుల సాధనలో ఎస్టీయు చేసిన కృషిని ఏ ఒక్కరూ కూడా మరువలేరని, ఉపాధ్యాయుల హక్కులతో పాటు నాణ్యమైన విద్యను సామాన్య విద్యార్థులకు అందించడంలో, ప్రభుత్వ విద్యారంగ రక్షణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించనున్న ఉత్సవాల్లో ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాంరెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు చందర్, మండల అధ్యక్షులు సునీల్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, మండల ఉపాధ్యక్షులు వంశీధర్ పాల్గొన్నారు.



ఎస్‌టియుటిఎస్ 80 వసంతాల వైభవోత్సవ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు